క్లుప్తంగా

భట్టి పాదయాత్రను విజయవంతం చేయండి

నేలకొండపల్లి: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టనున్న పాదయాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16 నుంచి జూన్ 15 వరకు యాత్ర విజయవంతం కావాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభంకానున్న యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైద్య శిబిరం

నేలకొండపల్లి: మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నెల నెలా వైద్య శిబిరం కార్యక్రమం విజయవంతమైంది. వివిధ రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి రామారావు, సిరికొండ ఉమామహేశ్వరీ, గుడవర్తి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కోదండరామారావు, ఉజ్వల, శ్రీదేవి, మల్లిఖార్జున్‌రావు, వైద్యులు అనుదీఫ్, రాజేష్, ఈగ అనిల్, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, తానీషా, పాల్గొన్నారు.

డొంకరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న గుత్తా రవి

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడు గ్రామంలో రైతులకు ఇబ్బందికరంగా ఉన్న డొంకరోడ్డును ఫార్మేషన్ రోడ్డుగా అభివృద్ధి కోసం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేటాయించిన రూ.10 లక్షల నిధుల రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం వైస్ ఎంపీపీ గుత్తా రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంటెముక్కుల వెంకటేశ్వరరావు , ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండ్ల ముత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్, వడ్డే వెంకటనారాయణ, వడ్డే వెంకయ్య, వడ్డే భాస్కర్, కాటిని భిక్షమయ్య, వేటూరి సీతయ్య, వల్లపిన్ని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందజేత


ఫ్యాన్ అందజేస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనంతుల మల్లికార్జున్ కుటుంబ సభ్యులు సీలింగ్ ఫ్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి.నిత్య, స్థానికులు బోనం శ్రీ ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వెంకటరమణ, ఆశ కార్యకర్త అన్నపూర్ణ, అంగన్‌వాడీ వర్కర్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	తూ జూటి మై మక్కర్
ఆదిత్య	ఆర్‌ఆర్‌ఆర్
శ్రీనివాస	65
సుందర్	సింహా

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	22	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	38		10
కాకర	42	చుక్కకూర	2
బీర	46		10
దొండ	48	తోటకూర	2
పొట్లకాయ	36		10
చిక్కుడు	66	గోంగూర	3
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	18	కొత్తిమీర	1
చామగడ్డ	70		15
క్యారెట్	24	పుదీన	1
క్యాప్సికం	60		15

-ఖమ్మం వ్యవసాయం

ఆటాడుకునేదెలా..?


క్రీడా ప్రాంగణంలేని మామిళ్లగూడెం పాఠశాల

పాఠశాలలకు ఆట స్థలాలు కరువు

- అన్ని పాఠశాలల్లో అందుబాటులో వ్యాయామ ఉపాధ్యాయులు
- ఔత్సాహిక విద్యార్థులను స్టేడియానికి తరలింపు
- క్రీడా ప్రాంగణాల్లో లేని శిక్షకులు
- పట్టించుకోని పాలకులు

ఖమ్మం స్పోర్ట్స్: విద్యలో అంతర్భాగంగా నిలిచే వ్యాయామ విద్యకు సరైన ఆదరణ లేకపోవడంతో లక్ష్యం సన్నగిల్లుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో దాదాపు జిల్లా పరిషత్, జిల్లా విద్యాశాఖ పరిధిలో పది పాఠశాలలకు పైగా ఉన్న పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులతో కళకలాడుతుంది. కానీ, ఆయా పాఠశాలలకు సరైన క్రీడా మైదానం లేకపోవడంతో.. విద్యార్థులచే క్రీడలు ఎక్కడ ఆడించాలో తెలియక వ్యాయామ ఉపాధ్యాయులు తర్జనభర్జన చెందుతున్నారు. నగర పరిధిలోని హైస్కూళ్లు రిక్కాబజార్, మోమినాన్, ఇందిరానగర్, రోటరీ నగర్, రాజేంద్రనగర్, గాంధీ నగర్, మామిళ్లగూడెం, ఎన్ఎస్ కెనాల్ తదితర పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు పోస్టులున్నా.. క్రీడలు ఆడించలేని దుస్థితి నెలకొంది.

కలెక్టర్ సమీక్ష..

పాఠశాలల్లో విద్యార్థులు బాగానే ఉన్నా.. క్రీడల్లో రాణించలేకపోవటానికి గల కారణాలు ఏమిటని ఇటీవల కలెక్టర్ వీ.పీ.గౌతమ్ వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్షించారు. క్రీడా స్థలాలు లేవని, క్రీడా సామగ్రి లేదని కొందరు వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పారు. దీంతో కలెక్టర్ ఉదయం, సాయంత్ర వేళల్లో పాఠశాల విద్యార్థులను సర్దార్ పటేల్‌స్టేడియానికి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో కొంతమంది వ్యాయామ ఉపాధ్యాయులు స్టేడియానికి వివిధ క్రీడాంశాల్లో తర్ఫీదు పొందేందుకు తీసుకొస్తున్నారు కానీ సుదూర ప్రాంతాలకుచెందిన విద్యార్థులు తాము రావడం కష్టంగా ఉందని తెలుపుతున్నారు. కొన్ని రోజుల పాటు స్టేడియానికి బాగానే తరలివచ్చినా.. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో రావటం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొంతమంది వ్యాయామ ఉపాధ్యాయులను కలెక్టర్ ఆయా క్రీడాంశాల్లో బాగా సీనియర్లను నేరుగా స్టేడియం లేదా సమీప ప్రాంతాల్లో శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు.

క్రీడా ప్రాంగణాలు కరువు..

జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో క్రీడా స్థలాలు లేవు. దీంతో తమకు కేటాయించిన పీఈటీ పిరియడ్‌లో విద్యార్థులకు ఆడించడం కష్టతరంగా మారిందని వ్యాయామ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఉదయం వేళల్లో కనీసం ప్రార్ధనలు కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. సమీప ప్రాంతాల్లో కొన్ని ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఉన్న వాటిలో శిక్షణ ఇచ్చే వారు లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రీడా ప్రాంగాణాల్లో కేవలం జిమ్ సంబంధించిన పరికరాలు, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కోర్టులను వేశారు. కానీ, వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే దానిపై దృష్టి పెట్టకపోవడం విచారకరం. ప్రభుత్వ పాఠశాలలకు దగ్గర ఉండే క్రీడా ప్రాంగణాల్లో ఇప్పటికైన శిక్షకులు లేదా సీనియర్ క్రీడాకారులను నియమిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయనే ఆశాభావం క్రీడా వర్గాల నుంచి వ్యక్తమవుతుంది.


మేమినోన్ పాఠశాల క్రీడా స్థలం ఇదే..

ఒక్కో పాఠశాలకు రూ.10వేలు...

ఈ ఏడాది జిల్లాలో నూతనంగా ప్రతి పాఠశాలకు రూ.10 వేల విలువ చేసే క్రీడా సామగ్రిని కొనుగోలు చేయాలని నిధులను ఆయా పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ, ప్రతీ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు ఈ నిధులు సరిపోవని వ్యాయామ ఉపాధ్యాయులు అరకొర క్రీడా సామగ్రిని కొనుగోలు చేశారు. కాగా, కొన్ని పాఠశాలల్లో ఈ నిధులను ఇతర పనులకు వాడి.. క్రీడా సామగ్రి కొనుగోలు చేయకుండానే నకిలీ బిల్లులు తీసుకువస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తలసేమియా నుంచి చిన్నారికి విముక్తి


చికిత్స చేయించుకున్న చిన్నారితో సంస్థ ప్రతినిధులు

ఖమ్మం వైద్యవిభాగం: ఏడేళ్లుగా తలసేమియాతో బాధపడుతున్న గార్ల మండలం పికిల్ తండాకు చెందిన చిన్నారి కిషన్‌రామ్ నాయక్ సంస్థ ద్వారా బెంగుళూర్‌లో బోన్ మ్యారో వైద్య చికిత్స చేయించుకుని, విజయవంతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో ఆదివారం తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. ఈ సందర్భంగా రితన్య ఆస్పత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సాయి భార్గవ్‌లు మాట్లాడుతూ... రూ.20 లక్షల నుండి రూ.30 లక్షల ఖర్చుతో కూడుకున్న ఈ చికిత్సను బెంగుళూర్ సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అతి తక్కువ ఖర్చుకు చేయించినట్లు తెలిపారు. చిన్నారికి వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకు తమ సంస్థతో కలిసి మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి అందించారని, అందరి సహకారంతో తలసేమియా నుండి ఒక చిన్నారిని విముక్తి చేయగలిగామని పేర్కొన్నారు. వైద్యులు లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షుడు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, పి.అనిత, ఎ.ఉపేందర్, వీఆర్ విత్‌యూ సంస్థ సభ్యులు బోస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న పొంగులేటి

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు సర్పంచ్ రాయల నాగేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో ఆదివారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిండిప్రోలు గ్రామంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వర్ణకుమారి, కార్పొరేటర్ దొడ్డ నగేష్, కమ్మకోమటి నాగేశ్వరరావు, చల్లా వెంకటేశ్వర్లు, పద్మనాభుల సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందాళ దంపతుల పరామర్శ

సర్పంచ్ రాయల నాగేశ్వరరావు కుటుంబాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆయన సతీమణి విజయమ్మ పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మండలంలోని చంద్రుతండా, దమ్మాయిగూడెం గ్రామాలలో పలు కుటుంబాలను పరామర్శించారు.

పొంగులేటి పర్యటన

ఖమ్మంరూరల్: మండలంలోని కోదాడక్రాస్‌రోడ్, మణికంఠనగర్‌కాలనీ, గొల్లగూడెం, రెడ్డిపల్లి, కాచిరాజుగూడెం, చిన్నతండాలలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పలు శుభ కార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

హాల్‌టికెట్లు ఇవ్వకుంటే సహించేది లేదు



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫీజుల పేరుతో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడితే సహించేది లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో కొన్ని విద్యాసంస్థలు పరీక్ష సమయంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శి జయేందర్, మధు, పవన్, సాయి, సతీష్, శివ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ అనుబంధంగా తెలంగాణ హియరింగ్ హ్యాండిక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్‌లు తెలిపారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించగా అధ్యక్ష, కార్యదర్శులుగా అఫ్రోజ్‌బేగ్, రెహ్మాన్‌లు ఎన్నికయ్యారన్నారు. అదే విధంగా అసోసియేట్ అధ్యక్షుడిగా రజబ్‌పాషా, ఉపాధ్యక్షుడిగా బి.కిరణ్, గేల్‌కింట్, ట్రెజరర్‌గా సాయికృష్ణ, జాయింట్ సెక్రటరీగా జీవీఎస్‌బీ రాజేష్‌కుమార్, ఈసీ మెంబర్లను ఎన్నుకున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని అభినందించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నందగిరి శ్రీనులు పాల్గొన్నారు.

'చలోఢిల్లీ'ని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ సాధనకు మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్‌గౌడ్ కోరారు. ఆదివారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని నాన్చుడు ధోరణి అవలంభిస్తుందన్నారు. ఈ సదస్సులో జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేశ్వరావు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, అంజయ్య, వంగేరి నాందరావు, ప్రభాకర్, రాము, జనార్ధన్, శ్రీను, నరసింహారావు, రవీందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

కూసుమంచి: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణా ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పోచారం గ్రామంలో జిల్లా అధ్యక్షుడు వడ్డే వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీపీఎఫ్ లోన్లు, పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవ్‌లు తదితర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నెలసగం కావస్తున్నా జీతాలు ప్రభుత్వం విడుదల చేయలేదని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి అన్నారు. నటరాజ్, సుబ్బారావు, పద్మ, సంధ్యారాణి, మల్లయ్య, నాగేశ్వరరావు, రాంకోటి, మోహన్‌రావు, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

'రెజొనెన్స్'లో వీడ్కోలు వేడుక


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వెంకటరమణ, పక్కన పాఠశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ పాఠశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు, నీలిమలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా కష్టపడి ఇష్టంతో చదువుకోవాలన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మొగల్ అన్వర్‌బేగ్, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తా..


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందాళ

ఖమ్మంరూరల్: రాబోయే ఆరు నెలల్లో కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సాయినగర్, కేబీఆర్‌నగర్‌లలో ఆదివారం గుడ్‌మార్నింగ్ పాలేరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న కృష్ణారావు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాల జరిగే సదస్సుకు ఖమ్మం నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు ఈ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. ఉద్యమ కారులకు పట్టించుకోకపోవటంతో మరో ఉద్యమానికి తెరలేపామన్నారు. సంక్షేమ బోర్డు కోసం రూ 100 కోట్లు నిధుల కేటాయించి, తెలంగాణ ఉద్యమంలో ఆర్థికంగా నష్టపోయారో వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ పాలకుర్తి కృష్ణ, నాగుల్‌మీరా, అశోక్‌సింగ్, ప్రభాకర్, ఆసీఫ్, ఎస్‌డి.బురాన్, ఎండి.రఫీ, రవిచంద్ర చౌహాన్, శ్రీను, మహబూబలి, వెంకటేశ్వరావు, మస్తాన్, రాఘవచారి, నాగయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటీపడి ధరలు పెంచుతున్న ప్రభుత్వాలు


పాదయాత్ర చేస్తున్న నాగేశ్వరరావు

నేలకొండపల్లి: తెలంగాణ రాష్ట్రంను నాశనం చేసిన కేసీఆర్‌ను ఇంటికి పంపాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మంగ్రాజుపల్లి, సుర్దేపల్లిలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర లో భాగంగా ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యావత్ దేశం అంతా కాంగ్రెస్ వైపు చూస్తుందని, సామాన్యులపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి ధరలు పెంచుతున్నారన్నారు. మోదీ, కేసీఆర్ మాయ మాటలు ఇక నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్ మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి నాగరాజు,అంజిని, యడవల్లి నాగరాజు, గరిడేపల్లి రామారావు, గండు జానయ్య, కన్నయ్య, .రవి, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, వీరబాబు, సైదారెడ్డి పాల్గొన్నారు.

యూత్ అధ్యక్ష ఎన్నికలు

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురంలో గ్రామ యూత్ అధ్యక్షుడు ఎన్నికకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో పోలింగ్‌ను నిర్వహించారు. మొత్తం 219 మంది యూత్ సభ్యులు ఓటు వేశారు. యూత్ అధ్యక్ష పదవికి వల్లమూడి రాజా, అంగిరేకుల గోపి, దాసరి నాగరాజులు పోటీ పడ్డారు. వీరికి ముగ్గురుకు పంచాయతీ ఎన్నిక తరహాలో ఎన్నికల గుర్తులను కేటాయించారు. ఎన్నికల అధికారిగా మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య వ్యవహరించారు. వల్లమూడి రాజా 73, అంగిరేకుల గోపి 74, దాసరి నాగరాజు 63 ఓట్లు, ఆరు ఓట్లు చెల్లలేదు. ఒక్క ఓటుతో గోపి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మంగళవారం పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక మరియు ప్రమాణస్వీకారం కార్యక్రమం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సైదాబాబు, టి.రవికుమార్, కోటేశ్వరరావు, బీ.శ్రీను పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

ఖమ్మంగాంధీచౌక్: త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధ ఆనంద యోగీశ్వరులు రాసిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ఆదివారం ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రబోద సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ ప్రచారం చేసింది. నగరంలోని మైత్రినగర్, మమత హాస్పటల్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు సత్యం, సాంగ్యా, రామకృష్ణ, ఉమేష్, సంజయ్, నాగరాజు, అశ్విని, సుజాత, ఐశ్వర్య, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ప్రబోధ సమితి సభ్యులు

1వ తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లించాలి


మాట్లాడుతున్న సంఘం బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం మొదటి తేదీనే ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు చెల్లించాలని మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన నాగరాజు కోరారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జీతాలు ఆలస్యంగా ఇవ్వడంతో ఉద్యోగులు ఆర్థిక సమస్యలు పెరిగి అప్పుల పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కర్నాటి సోమయ్య, విశ్రాంత ఉద్యోగి మేకల భిక్షమయ్య, రాకం శ్యామ్ బాబు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, కృష్ణ ప్రాసద్ తదితరులు పాల్గొన్నారు.

పేట్రేగుతున్న రియల్టర్లు..!

ప్రభుత్వ డొంక, స్థలాల కబ్జాకు యత్నం

- సామాజిక కార్యకర్త ఫిర్యాదుతో కదిలిన అధికారులు
- తాత్కాలికంగా నిలిపివేసిన పనులు


డొంక చదును చేసిన రియల్టర్లు

నేలకొండపల్లి: తక్కువ భూమి ఉన్న రైతుకు ఎక్కువ భూమి చూపించి పట్టాలు ఇచ్చిన అధికారులు ఆ భూమిని పెంచుకునేందుకు పక్కనే ఉన్న ప్రభుత్వ డొంక, స్థలంపై కన్ను పడింది. ఇంకేముంది లక్షల విలువైన భూమిని కాజేసేందుకు రియల్టర్ల దందా సాగించారు. ఇటీవల ఒక రైతు ను కూడ బెదిరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో లక్షల విలువైన భూములు అన్యాక్రాంతంకు బీజం వేస్తున్నారు. ఓ సామాజిక కార్యకర్త ఫిర్యాదు తో అధికారులు కదిలి అక్కడి పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.

మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన ఒక రైతు వద్ద నుంచి రియల్టర్లు కొంత భూమిని కొనుగోలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కన్వర్షన్ లేకుండా రియల్టర్లు ఆ పంట పొలాన్ని ప్లాట్లు చేసేందుకు మట్టి తోలుతున్నారు. రైతుకు ఉన్న పొలం కంటే ఎక్కువగా పట్టా ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంత వరకు బాగానే ఉన్నా.. ఈ పొలం పక్కనే ఏళ్ల నుంచి నేలకొండపల్లి నుంచి కొరట్లగూడెం డొంక ఉంది. దాని పక్కనే పంట కాలువ ఉంది. అయితే రియల్టర్ల కన్ను ఈ డొంకపై పడింది. రెండు రోజుల నుంచి డొంకను యంత్రాల ద్వారా చదును చేస్తున్నారు. అంతే కాకుండా జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్లు స్థలం కొంత జాతీయ రహదారి నిర్మాణంకు తీసుకున్నారు. మిగిలిన స్థలాన్ని కూడా కలుపుకునేందుకు యత్నం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ దారా ప్రసాద్ స్పందించి రెవెన్యూ సిబ్బంది ని ఘటనా స్థలం కు పంపించి, పనులు నిలిపివేశారు. యంత్రాలను కూడా పంపించాలని ఆదేశించారు. ఈమేరకు తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. రూ.50 లక్షల విలువైన ప్రభుత్వ స్థలం ను కబ్జా చేసేందుకు రియల్టర్లు ప్రయత్నిస్తుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలం లోనే ఇంకా అనేక స్థలాలు ఇదే మాదిరిగానే కబ్జా కు గురైనట్లు వివరాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ విలువైన స్థలం ను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


చదును చేస్తున్న దృశ్యం

కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ స్థలం ను ఆక్రమిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. అదే విధంగా జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన స్థలాన్ని ఈవీఎస్ స్టేషన్‌కు కేటాయించాం. ఏ స్థలాన్ని ఆక్రమణ చేయనీయం. సోమవారం రెండు స్థలాలకు హద్దులు నిర్ణయిస్తాం.

– దారా ప్రసాద్, తహసీల్దార్, నేలకొండపల్లి